

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 4 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 21




## గులాబీ దండులో గందరగోళం

ఎమ్మెల్సీ పోచంపల్లి పై జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసిన కవిత వ్యాఖ్యలు

4 లో



### వన దేవతలు సమ్మక్క - సారక్క తల్లుల జాతర ఖ్యాతి

# ఖండాంతరాలు దాటాలి

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక మేడారం జాతర

జాతర చుట్టు పక్కల శాశ్వత నిర్మాణాలు పటిష్టంగా ఉండాలి

రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన

రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం

రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్): తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతంలో కంటే

మిగతా 2లో..



### కాకతీయుల నిర్మాణాలు

## అద్భుతం

ప్రాకారపు ఆలయాలు శివ ద్వారపాలక విగ్రహాలు ఆకట్టుకున్నాయి

శిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి

స్పాన్సాన్నిస్కోలోని భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం

జిల్లా కలెక్టర్ తో కలిసి కోటగుళ్ల సందర్శన

3 లో

### నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి



7 లో



### అమ్మవారిని దర్శించుకున్న వైస్ ఛాన్సలర్లు

6 లో

# కనిపెంచిన తల్లే కడ తేర్చింది

అక్రమ సంబంధానికి అడ్డు వస్తుందని కూతురి హత్య

నాడు భర్త నేడు కూతురు కన్న తల్లే హంతకురాలు

హత్య కేసును చేదించిన కాటారం పోలీసులు

కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్: కన్నతల్లే కాటేసింది కనిపెంచిన చేతులతోనే కడతేర్చింది అక్రమ సంబంధం కు అడ్డు వస్తుందని ప్రియుడుతో కలిసి గతంలో భర్తను నేడు కన్న కూతురుని కడ తేర్చిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె మిగతా 2లో..



### బినామీల పేర్లతో లక్షల కోట్లు

## అవినీతి చేసిన బీఆర్ఎస్

తెలంగాణ విద్యార్థుల ఆత్మలు కవిత రూపంలో మాట్లాడించాయి

ట్రిబుల్ షూటర్ హరీశ్ రావు ప్రజల ఆస్తులను ట్రబుల్ లో పెట్టారు

దోచిన ప్రతి రూపాయి తెలంగాణ ప్రజలకు పంచాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

4 లో

## వన దేవతలు సమ్మక్క-సారక్క తల్లుల జాతర ఖ్యాతి

# ఖండాంతరాలు దాటాలి





మొదటి పేజీ తరువాయి..

ఈసారి చాలా ఘనంగా మేడారం జాతర జరపాలని పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ రూంలో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగగా మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని, ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్ కెమోరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పడుకున్న ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని, అందుకే, మేడారం – ఊరట్టం, మేడారం – కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్ లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం రెండు ఫేజ్‌లు గా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు. మొత్తం 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా అందులో పలు అంశాలకు కేటాయింపుల వివరాలను వెల్లడించారు. గద్దెల అభివృద్ధికి 58.2 కోట్లు, గద్దెల వద్ద కళాకృతి పనులకు 6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం 39 కోట్లు, భక్తుల విడిది కోసం 50 కోట్లు, రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు, మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.

# కనిపెంచిన తల్లే కడ తేర్చింది



మొదటి పేజీ తరువాయి..

బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. హత్య కేసుల్లో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు తెలిపారు. ఆగస్టు 28 న కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఒక గుర్తుతెలియని యువతి మృతదేహం నేషనల్ హైవే పక్కన పడి ఉందని మృతదేహానికి సమీపంలో క్షుద్ర పూజలు చేసినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయని సమాచారం రాగా కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ కాటారం సిఐ నాగార్జున రావు కాటారం డిఎస్పి సూర్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతి చెందిన యువతి చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి కూతురు కప్పల వర్షినిగా గుర్తించారన్నారు. మృతురాలు తేదీ ఆగస్టు 03 న కనిపించడం లేదని వర్షిని తల్లి కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఆగస్టు 6న ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అప్పటి నుండి తన కూతురు ఆచూకీ కోసం బంధువులు కుటుంబ సభ్యులు గాలిస్తున్నారని తెలిపిందని నా కూతుర్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజల కోసం చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయగా ఫిర్యాదు పై హత్య కేసు నమోదు చేసిన కాటారం పోలీసులు కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిఐ నాగార్జున రావు విచారణ చేపట్టారని కాగా తేదీ ఈనెల 2 న కాటారం సిఐ నాగార్జున రావు తన సిబ్బందితో గంగారం క్రాస్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై మృతురాలి తల్లి కప్పల కవిత మరొక వ్యక్తితో కొయ్యూరు నుండి కాటారం వైపుగా వస్తుండగా పోలీసు వారిని చూసి తమ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా వారు నేరాన్ని అంగీకరించారని ఎస్పీ వివరించారు పోలీసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి( 50) వృత్తి వ్యవసాయం నివాసం ఒడితల గ్రామం చిట్యాల మండలం కాగాతన మొదటి భార్య చనిపోగా గత 24 సంవత్సరాల క్రితం కొయ్యూరు మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన మాదరవేణి కవిత ను రెండో వివాహం చేసుకోగా వీరి ఇరువురికి ఇద్దరు ఆడపిల్లలు కాగా వారిలో పెద్ద కూతురు కప్పల వర్షిని( 22) సంవత్సరాలు చిన్న అమ్మాయి కప్పల హన్సిక వయసు (21) కాగా చిన్న అమ్మాయికి ప్రేమ వివాహమై ఇంటి నుండి వెళ్లిపోగా ఒడతల గ్రామంలో పెద్దమ్మాయి వర్షిని తోపాటు భార్యాభర్తలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు కాగా ఐదు సంవత్సరాల క్రితం కవిత భర్తకు పక్షవాతం వచ్చి ఇంటికి పరిమితం కాగా కప్పల కవితకు తన గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్ (24 ) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి పరిచయం కాస్త అక్రమ సంబంధం గా మారిందని ఎస్పీ తెలిపారు. మూడు సంవత్సరాల నుండి వీరు ఇరువురు తరచూ కలుసుకునేవారని ఈ విషయం కొన్ని నెలల క్రితం కప్పల కవిత భర్త అయిన కుమారస్వామికి తెలియడంతో కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతున్నాయని రాజ్ కుమార్ కవితల అక్రమ సంబంధానికి భర్త అడ్డం వస్తున్నాడని అడ్డు తొలగించాలని ఇద్దరు నిర్ణయించుకొని తేదీ జూన్ 25న కూతురు ఇంట్లో లేని సమయంలో మధ్యాహ్నం 1:00 సమయంలో పక్షవాతం వచ్చి తన ఇంట్లో మంచం పై పడుకొని ఉన్న భర్తను కవిత కదలకుండా కాళ్లు పట్టుకోగా రాజ్ కుమార్ నోరు మూసి గొంతు నులిమి హత్య చేసి అక్కడి నుండి వెళ్లిపోగా భార్య కవిత తన భర్త అనారోగ్య కారణంతో చనిపోయాడని ఊరివారిని బంధువులని అందరినీ నమ్మించి అంత్యక్రియలు జరిపించింది తర్వాత కొన్ని రోజులకు ఇట్టి విషయమై తన పెద్ద కూతురైన వర్షిని తరచూ తన తల్లిని నిలదీయడం తన తల్లిని కలవడానికి తరచూ వస్తున్న రాజ్ కుమార్ ని అడ్డుకోవడం వంటివి చేయడంతో తమకు అడ్డుగా ఉన్న కూతుర్ని కడతేరిస్తే అక్రమ సంబంధానికి ఎటువంటి అడ్డంకులు ఉండవని రాజ్ కుమార్ తెలుపగా దానికి అంగీకరించిన కవిత ఇద్దరు కలిసి ముందస్తు ప్రణాళికతో ఆగస్టు 2న అర్ధరాత్రి ఉదయం రెండు గంటల సమయంలో ఇంట్లో గాఢ నిద్రలో ఉన్న తన కూతురు వర్షిని ని తన భర్తను చంపిన విధంగానే ఇరువురు కలిసి హత్య చేసి మృతురాలిని తన ఇంట్లో ఉన్న సంచిలో మూటకట్టి మూటకు తన ఇంట్లో ఉన్న దండం వైరుని తెంచి కట్టి వారి ఇంటి వెనకాల ఉన్న చెట్ల పొదలలో దాచిపెట్టి అదే రోజు రాత్రి సమయంలో అట్టి మూటను అక్కడి నుండి ఒడితల గ్రామ శివారులో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల ఉన్న దుబ్బగట్టుగుట్ట చెట్ల పొదలలో వేసినట్లు ఎస్పి తెలిపారు. ఆగస్టు 6 న కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్ కి తన బంధువుల ఒత్తిడి మేరకు తన కూతురైన వర్షిని కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా చిట్యాల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుబ్బ గట్టుగుట్టలో దాచిన శవం ను రాజకుమార్ రెండు రోజులకు ఒకసారి వెళ్లి చూసి వస్తూ అట్టి శవాన్ని ఎవరైనా చూస్తే వారి ఇరువురి పైకి వస్తుందనే భయంతో ఆగస్టు 25న సాయంత్రం ఏడు గంటల సమయంలో మృతదేహాన్ని రాజ్ కుమార్ యూరియా సంచిలో ఉంచి దానికి తాడు కట్టి తనకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మధ్యలో శవాన్ని ఉంచుకొని ఒడితల గ్రామం నుండి కమలాపూర్ క్రాస్ రోడ్ దాటిన తర్వాత కాటారం వైపుగా నేషనల్ హైవే కి పక్కన వేయడం జరిగిందని ఎస్పీ కిరణ్ ఖరె వివరించారు. మృతదేహాన్ని అక్కడ వేసే క్రమంలో హత్య వారి పైకి రాకూడదని పోలీసుల దృష్టి మరల్చడం కోసం రాజకుమార్ యూట్యూబ్ ద్వారా క్షుద్ర పూజల పైన అనేక వీడియోలు చూసి వీడియోల ద్వారా క్షుద్ర పూజలు ఏ విధంగా చేస్తారనేది తెలుసుకొని శవం పైన పసుపు కుంకుమ చల్లి నిమ్మకాయలు ఉంచి శవం చుట్టూ ఇనుప మేకులు కొట్టి క్షుద్ర పూజలు చేసి చంపినట్లుగా చిత్రీకరించి అక్కడ నుండి ఒడితల గ్రామానికి వెళ్లిపోయి ఎవరికి ఏమీ తెలియనట్లుగా ఎవరింట్లో వారు ఉండగా కప్పల కవిత తన భర్తను కూతుర్ని చంపిన విషయం ఎప్పటికైనా బయటకి వస్తుందన్న భయంతో రాజ్ కుమార్ తో కలిసి గ్రామం నుండి వెళ్లిపోయి మహారాష్ట్రలో ఏదో ఒక పని చేసుకుంటూ ఇద్దరం కలిసి జీవిద్దాం అనే ఆలోచనతో ఈరోజు రాజ్ కుమార్ తో పాటు ఎక్సెల్ బండి పైన ఒడితల గ్రామం నుండి బస్వాపూర్ రోడ్డు మీదుగా కొయ్యూరు నుండి గంగారం క్రాస్ మీదుగా మహారాష్ట్ర వెళ్లే ఉద్దేశంతో వస్తూ ఉండగా పోలీసులు వారిని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. హత్య కేసులను చాకచక్యంగా చేదించిన డి.ఎస్.పి కాటారం సూర్యనారాయణ విచారణ అధికారి సిఐ నాగార్జున రావు కాటారం ఎస్సై శ్రీనివాస్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రత్యేకంగా అభినందించారు.

# కాకతీయుల నిర్మాణాలు అద్భుతం



గణపురం రూరల్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల నిర్మాణాలు ఎంతో అద్భుతమని భారత విదేశాంగ శాఖకు చెందిన స్రాన్ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, ఐఎఫ్ఎస్,బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ ఉన్నతాధికారులు అన్నారు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి, నందీశ్వర, గణపేశ్వర, పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు

**ప్రాకారపు ఆలయాలు శివ ద్వారపాలక విగ్రహాలు ఆకట్టుకున్నాయి**

**శిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి**

**స్రాన్ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం**

**జిల్లా కలెక్టర్ తో కలిసి కోటగుళ్ల సందర్శన**



వీడియోలు చిత్రీకరించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ,ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆర్ ఐ చెక్క దేవేందర్ తదితరులు ఉన్నారు.





## ప్రోబెల్ మోడల్ పాఠశాలలో పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం



గణపురం రూరల్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసించిన రామచందర్ కుమార్తె బానోతు చందన ఎమ్మెస్ ఆర్తో సర్జన్ గా ఎంజీఎం వరంగల్ లో హోం సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో డాక్టర్ చందను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ య ల్యాదల్ల కృష్ణ గౌడ్, ప్రిన్సిపల్ పబ్బ శంకర్ గౌడ్,ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి తదితర పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తాడిచెర్ల లో ఘనంగా గణపతికి కుంకుమ పూజలు



మల్హర్,సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఫ్రెండ్స్ గజానన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారం మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఫ్రెండ్స్ గజానన మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతుండగ ఈ సారి 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి సమస్త ప్రజలు సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంగా ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ గజానన మండలి నిర్వాహకులతో పాటు మహిళా మణులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి**

వర్ధన్నపేట సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేశాలకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, జెడ్పిటిసి మార్గం బిక్షపతి లు అన్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధనపేట మండలంలోని ఎంపిటిసి పరిధిలో గల చెన్నారం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాల్లో బుధవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో గాలికి వదిలేసి సీఎం రేవంత్ రెడ్డి తన కూర్చుని కాపాడు కోవడానికి నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడన్నారు. స్థానిక ఎన్నికల గడువు ముగిసిన కూడా ఎన్నికలు పెట్టకుండా గ్రామాల పాలన అస్తవ్యస్తం చేస్తున్నాడు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీ, మండలాలు, జిల్లా





పరిషత్, మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాలరావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, గ్రామాల ఇన్చార్జిలు దుగ్యాల మాధవరావు,పెంచల కుమారస్వామి, బొచ్చు యాదగిరి, ఎండి రహీం,కొండేటి శ్రీనివాస్,కన్జర్ల మహేష్,తిరుపతి.సురేష్,సర్పంచ్ లు మునుగోటి భాస్కరరావు,ఆరేళ్లి.స్రవంతి అంజన్నరావు, ముత్యాల దేవేంద్ర సంపత్,ఎంపీటీసీలు జ్యోతి మాధవరావు, చిరుపెల్లి రజిత శంకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు మంద నరసయ్య,పఠాన్, దాడి రాజు,తాటికల సురేష్,రైతు వేమన చారి,అన్నమా నేని,రంగారావు,గోక రవి,మార్కెట్, డైరెక్టర్లు,ఆత్మ, పిఏసిఎస్ డైరెక్టర్లు,పార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపట్లలో వైద్య శిబిరం



వాజేడు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పేరూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జోషిత ఆధ్వర్యంలో చందుపట్ల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లోని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం గమనించిన వైద్యాధికారి తమ సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారిని పరిశీలించి వారికి కావలసిన మందులను అందజేశారు గ్రామాల్లోని ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని తాగాలని వేడివేడి ఆహారాన్ని తీసుకునే విధంగా చూసుకోవాలని సూచించారు ఈ వర్షాలకు ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి గుంతల్లో దోమలు నివాసం ఉండే ప్రమాదం ఉందని దానివల్ల టైఫాయిడ్ లాంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని ఆ నీటి గుంటలను గమనించి వెంటనే గుంతలు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ అనూష ఏఎన్ఎం సుమలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

### రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు.బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా, భోజన సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా కి సంబందించి 151 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ దండులో గందరగోళం

హనుమకొండ, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పై జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఉమ్మడి జిల్లాలో హట్ టాఫిక్ గా మారింది. కవిత వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి పై కవిత మాట్లాడి మాట్లాల విడియోలు ప్రతి పక్ష నేతలు సామాజిక మాధ్యమాలలో షేర్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మండి పడుతున్నారు. తమ ఊరికి ఎన్నో పనులు చేయడమే కాకుండా ఎంతో మందికి సహాయం చేసిన తమ నేత పై కవిత ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ నేతలు గరం గరం అవుతున్నారు. అయితే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు మాజీ ఎంపి సంతోష్ కుమార్ కట్టబెట్టారని కవిత తెలిపారు.హనుమకొండ జిల్లా లోని వరికోలు గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అతి సామాన్యుడు అని, అలాంటి సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి ఇప్పుడు కోట్ల కు పడగలెత్తాడని వ్యాఖ్యానించారు. అక్కడితో అగకుండా ఇప్పుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మేఘా వాళ్ల తో కలిసి బ్లూఫిన్ కంపెనీ పేరుతో మెకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్ట్ కడుతున్నాడని సంచలన వ్యాఖ్యలు చేయడం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. సామాన్యుడన్న ఊరి వాళ్లే ఇప్పుడు పోచంపల్లి ని శ్రీమంతుడు అంటున్నారని కవిత వెల్లడించారు. ఒక మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన శ్రీనివాస్ రెడ్డికి అన్ని కోట్లు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ఆయన వెనుక మాజీ ఎంపి సంతోష్ ఉన్నారని, కేవలం సంతోష్ క్లాస్ మెట్ కావడంతోనే శ్రీనివాస్ రెడ్డి పైకి వచ్చాడని ఆరోపించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తనకు తెలిపారని కవిత వెల్లడించడం తో గులాబీ దండులో గందరగోళం నెలకొందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

# 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ



వరంగల్, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిసిఎల్ఏ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ మాట్లాడు తూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.

### సీసీఎల్ఏ, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి

అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాకు సంబందించి 165 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని తెలిపారు. ఇందుకు తగ్గ పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. విసిలో డి ఆర్ వో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# బినామీల పేర్లతో లక్షల కోట్ల అవినీతి చేసిన బీఆర్ఎస్



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్: బినామీల పేర్లతో బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల అవినీతి చేశారని , 12 వందల మంది తెలంగాణ విద్యార్థుల ఆత్మలు కవిత రూపంలో మాట్లాడించాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నిజం మాట్లాడని నేతలు బీఆర్ఎస్ పార్టీలో కోకొల్లలుగా ఉన్నారని తెలిపారు. అధికారంలో దోచుకున్న సొమ్ములను పంపకంలో వచ్చిన పంచాయతీ ఇది అని అన్నారు. పదేళ్ల క్రింద మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కాళేశ్వరం మీ హయాంలో కట్టింది వాస్తవమే , కూలింది కూడా వాస్తవమే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగస్వాములైన అధికారుల ఇళ్లలో సోదాలు చేస్తే వందల కోట్ల రూపాయలు దొరికింది వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు. ట్రిబుల్ షూటర్ హరీశ్ రావు నాయకత్వంలో ప్రజల ఆస్తులను ట్రబల్ లో పెట్టారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత ఆరోపణలలో వాస్తవం ఉంటే సిబిఐ విచారణ కు సాక్ష్యంగా ఉండాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఉన్నా నాయకుడన్నారు. మొదటి నుండి నేను మాట్లాడినప్పటికి రాజకీయ అభియోగం అన్నారు. మీరు మాట్లాడింది సమర్థిస్తే తెలంగాణ వాదులంటారు వ్యతిరేకిస్తే తెలంగాణ ఉద్యమ వ్యతిరేకులు అంటారని అన్నారు. తెలంగాణ స్వలాభం కోసం మాట్లాడితే రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు అని అంటున్న బీఆర్ఎస్ నేతలు గతంలో హనుమంతరావు నాయకత్వంలో పని చేసిన కేసీఆర్ ఎవరి శిష్యుడు అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పేరుతో బీఆర్ఎస్ నేతల ఇల్లు బంగారం చేసుకొని ప్రజా ఆస్థిని , ఆస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతిసింది బీఆర్ఎస్ నేతలు అన్నారు. బీఆర్ఎస్ నేతలు కలిసి దోచిన ప్రతి రూపాయి తెలంగాణ ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. ఉద్యమం పేరుతో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు సంపాదించిన ఆస్తులను ఆధారాలతో నిరూపించి ప్రభుత్వం జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమం పేరుతో పిల్లలను , విద్యార్థులను బలిగొన్న నేతలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, పులి అనిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు , జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని అందించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 3,మేజర్ న్యూస్ (సూర్య): మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు లోని మహాత్మా జ్యోతిబాపులే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాటశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ అద్వైత్



కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులు, వంటగదిని ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం పరిశుభ్రమమైన వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాటాలు భోదించాలని అన్నారు. షెడ్యూల్



వారిగా సిలబస్ పూర్తి చేయాలని, పూర్తి అయిన పాట్యమ్యాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.ఈ తనిఖీ లో గురుకుల పాటశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ

### సీసీఎల్ఏ లోకేష్ కుమార్

### అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెం బర్ 03, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియా మక పత్రాలు అందు కోవ




డానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్య దర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవా రం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాల యం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వీసీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కి సంబందించి 117 మంది గ్రామ పరిపాలనాధికా రులుగా నియామక పత్రాలు తీసుకోనున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# సైన్స్ ల్యాబ్ తో సృజనాత్మకత ప్రోత్సాహం

### స్వీయ నిర్దేశిత అభ్యాసం

### ల్యాబ్ ల ఏర్పాటు కి ముందుకు వచ్చిన

### ఎన్జీవో లకు ప్రత్యేక అభినందనలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: సైన్స్ ల్యాబ్ లు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని.. అలాగే వారి సొంత ఆలోచనలను రూపొందించుకోవడంలో సైన్స్ ల్యాబ్ లు సహాయపడుతయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అమెరికన్ ఇండియా ఫౌండేషన్, అట్లాసియాన్ ఎన్జీవో లు ముందుకు వచ్చి 15 లక్షల ఖర్చు తో పెంబర్తి లోని జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ లను ఎన్జీవో ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈరోజుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ కి ఎక్కువ ప్రాధాన్యం ఉందని తెలిపారు. విద్యార్థులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టి దాని మీద పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చన్నారు. ఈ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని రోజూ రోజూ కు అవగాహనను



పెంచుకోవాలని జిల్లా లో పెంబర్తి జడ్పీ హై స్కూల్ ఒక మాడల్ స్కూల్ గా రూపుదిద్దుకోవాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ వాస్తవాలుఅలాగే సిద్ధాంతాలను నేర్చుకోవడంతో పాటు వివరించడానికి సైన్స్ ల్యాబ్ చాలా అవసరమన్నారు. విద్యార్థులకు వారి స్వంత ఆలోచనలను రూపొందించు కోవడానికి వాటిని వాస్తవ ప్రపంచంలో ఆచరణీయంగా మార్చడానికి సైన్స్ ల్యాబ్ లు అవకాశాలను అందిస్తుందన్నారు . ఒక విద్యార్థి మనస్సులో ఏదైనా ఆలోచన ఉంటే, వారు దానిని ప్రయోగశాలలో సరైన పద్ధతిలో అమలు చేయడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు తమ స్వంత అభ్యాసాన్ని నిర్దేశించుకోవడానికి సైన్స్ ల్యాబ్ లు దోహదపడతాయని తెలిపారు. ప్రయోగాల నుండి నేర్చుకునే సమాచారాన్ని భవిష్యత్ అధ్యయనాలు లేదా ప్రాజెక్టులలో ఉపయోగించ వచ్చన్నారు. 3డి ప్రింటర్, టెలిస్కోప్, డ్రోన్, రోబోటిక్, కోడింగ్, రాకెట్, స్పెస్ సైన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా అందించేందుకు వీలుగారెండు రూమ్ లో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ల్యాబ్ లలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్, టీచర్స్ కార్నర్ ల్యాబ్ లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ నాలెడ్జి ను మరింత పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమం లో అమెరికా ఇండియా ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి రమేష్, అట్లాస్ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి, ఏ ఎం ఓ శ్రీనివాస్, ఎంఈఓ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.










## వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# మధుకు ఘన సన్మానం



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల ఉమ్మడి వరంగల్ స్థాయిలో ఉత్తమ ఫోటో గ్రఫీ లో అవార్డు పొందిన పాలకుర్తి మధు గౌడ్ ను బుధవారం సుభాష్ కాలనీ 17 వార్డు లో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చాలు వాళ్ళు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ దాసరి బ్రహ్మ రెడ్డి, వంగళ మోహన చారి, కొండపాక రాజేష్, కట్ట నర్సింహ చారి, చిలుముల శ్రీనివాస్, పుల్యాల తిరుపతి, అంబటి భూమయ్య, చెన్నావేన ఓదెలు, చర్ల రమేష్, సోమనవేన తిరుపతి, కృష్ణ మూర్తి ముఖ్య అధితులుగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బేతోజు వజ్ర మణి భరత్ కుమార్ చారి మహిళా బృందం పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో జిల్లాకు పతకాలు



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: ఆగస్టు 27 నుండి 31 వరకు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు తెలంగాణా రాష్ట్రం తరుపున పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ), కోచ్ గోసిక అశోక్ లు బుధవారం తెలిపారు. వారు మాట్లాడుతూ పాయింట్ ఫైటింగ్ ఎంగెస్ట్ కేటగిరీ 28 వెయిట్ విభాగంలో మాదాసి విధిష దేవి కాంస్య పతకం, కిక్ లైట్ ఫైటింగ్ ఎంగెస్ట్ 28 వెయిట్ విభాగంలో తాడబోయిన హరిణి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను తెలంగాణా రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి మహిపాల్ లు ప్రత్యేకంగా అభినందించినట్లు ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# అధిక సాంద్రత పత్తి సాగు మేలు

### విస్తరణ సంచాలకులు - డాక్టర్ యాకాద్రి



గీసుగొండ సెప్టెంబర్ 03 (సూర్య): వరంగల్ జిల్లాలోని పంట పొలాలను పరిశోధన క్షేత్రాలను విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి పరిశీలించారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి జిల్లాలోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సందర్శించారు.ఈ సందర్భంగా సహ పరిశోధన సంచాలకులు డా. ఆర్ ఉమా రెడ్డి ఆధ్వర్యంలో రైతు పొలాల్లో నిర్వహిస్తున్న వివిధ పరిశోధన, నూతన వంగడాల పరీక్ష క్షేత్రాలను ఆయన సందర్శించారు. గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో అధిక సాంద్రత విధానంలో పండిస్తున్న పత్తి చేన్లను సందర్శించారు.అలాగే జిల్లాలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ విస్తరణ కార్యక్రమాలను పురోగతి గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.విజయభాస్కర్,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి. వీరన్న,డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ విశ్వతేజ, ఏవో హరిప్రసాద్,వ్యవసాయ విద్యార్థులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.



## అమ్మవారిని దర్శించుకున్న వైస్ ఛాన్సలర్‌లు

తాడ్వాయి సెప్టెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మలను బుధవారం అమ్మవార్లను ఐదు రాష్ట్రల వైస్ చాన్సలర్స్ సంజయ్ శర్మ ,సిమ్ల,మిలాని రాణి,త్రిపుర, వై.వెంకట రావు,పాండిచ్చేరి,విష్ణకంటి బెంగుళూరు,నవీన్ చంద్ రాజ్కోట్, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి పూజారులు ముందుగా డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు పసుపు,కుంకుమ సీరే,సారె,పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ అధికారులు బాలకష్ణ ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మాలల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఊరుకోం



### జీవో 99 వెనక్కి తీసుకోవాలి

### ఈనెల 8న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి

### మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి- తుప్పరి నరసింహస్వామి

గీసుగొండ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): మాలల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఊరుకోబోమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి మాట్లాడుతూ జీవో 99 వెనక్కి తీసుకోవాలని ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచివేస్తుందని,జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణ జీవో 99లో అందరి ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉన్నందున జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని,రోస్టర్ పాయింట్లు 22 నుంచి వన్ పాయింట్ కు తగ్గించాలని అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని, భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రూపొందిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లం రామ్ కుమార్,జిల్లా యూత్ అధ్యక్షులు ఉసిల్లా ఉదయ్ కుమార్,హన్మకొండ జిల్లా యూత్ అధ్యక్షులుగరిగే అనిల్,పసుల కుమారస్వామి,పసుల భరత్,పసుల యుగంధర్,చిదుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు ప్రతిపక్షాలు మద్దతు తెలపాలి

**బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికేట్ గా మారాయి**

**అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు బీసీలు సర్పంచులు కావోద్దని అడ్డుకుంటున్నారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**




హసన్పర్తి, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటులో ప్రవేశపెడుతున్న బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని ప్రతిపక్షాలు మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందల కోట్లు దోచుకుని పదేళ్లు బీసీలను గత పాలకులు మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ లు పెంచకుండా రాజకీయ పార్టీలు, అగ్రకుల పెద్దలు కుట్రలు చేస్తున్నారని,బీసీలు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కాకూడదా అని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి,ఎస్టీ లకు అగ్రకూలాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతోంది, కానీ 60శాతం జనాభా కలిగి ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు సమస్య ఏంటని ప్రశ్నించారు.బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యే లు గల్లీలో మద్దతు ఇస్తూ, ఢిల్లీలో అడ్డుకుంటున్నారని,బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికెట్ గా మారాయన్నారు. నిజంగా మోడీ బీసీ అయితే,పార్లమెంట్ లో బీసీ బిల్లు ఎందుకు పెట్టట్లేదు అని ప్రశ్నించారు.బీసీలకు, బీసీ మహిళలకు మోడీ చేసింది ఏమిటో చెప్పాలన్నారు. మాజీ సీఎం చేసిన రిజర్వేషన్ల గుది బండను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సవరించింది. కానీబీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి రాగానే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. 42శాతం ఆమోదం తెలపని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీసీలకు రాజకీయ పార్టీ వస్తుందినీ, మా ఓట్లు మేము వేసుకొని ఇతర పార్టీలను బొంద పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సంఘాని మల్లేశ్వర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం పద్మజ దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడిశెట్టి అరుంధతి, జిల్లా నాయకులు తెల్ల సుగుణ,కిషోర్,డా. రాము,అరుణ బూర్గుల ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి రెడ్డి



తొర్రూరు, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని గోపలగిరి, చర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు.అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు. బుధవారం ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం–ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణనాధుని ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న , భక్త మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈ నెల 5 న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

**మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి**

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**

**సిసిఎల్ఏ లోకేష్ కుమార్**

హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 03 ,మేజర్ న్యూస్ సూర్య: జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.


### తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి...



జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 107 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏ.ఓ. గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నెమ్మదిగా పెరుగుతున్న గోదావరి

కన్నాయిగూడెం,సెప్టెంబర్03 మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం (సమ్మక్క సాగరం ) వద్ద గోదావరి గంట గంటకు నెమ్మదిగా పెరుగుతుంది. బుధవారం తెల్లవారు జామున 1గంట నుంచి గోదావరి క్రమంగా పెరుగుతుంది.సమ్మక్క బ్యారేజ్





సాధారణ స్థాయి 83 మీటర్లు కాగా ఎగువ నుంచి వస్తున్న వరదతో బుధవారం రోజున సాయంత్రం 6గంటలకు 82.20 మీటర్లుగా నమోదు అయినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి వరద భారీ ఎత్తున వస్తుందని ఎగువ ప్రాంతంలో వర్షాలు భారీగా పడటంతో ఎల్లంపల్లి , మేడిగడ్డ బ్యారేజ్ మరియు ఇంద్రావతి నదుల నుంచి 7లక్షల 58వేల 013 క్యూస్సెక్కుల నీరు వచ్చి చేరుతుంది. బ్యారేజ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీ గాను పూర్తి స్థాయిలో వరద ఉండటంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటిని



వచ్చినట్లు 59 గేట్లను ఎత్తి కిందకి వదులుతున్నట్లు ఇరిగేషన్ డీఈ శరత్ తెలిపారు.దేవాదుల పంప్ హౌస్ వద్ద గోదావరి 84.40 మీటర్లుగా నమోదు అవుతుందని,దేవాదుల ప్రాజెక్టు లో ఫేజ్ 2లోని 2వ మోటార్ ఆన్ చేసి 247 క్యూసెకుల నీటిని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భీంఘన్ పూర్ రిజర్వాయర్ లోకి ఎత్తి పోస్తున్నారు.

# ఉద్యాన పంటలకు నానో యూరియా బెస్ట్

**గుళికల యూరియా కంటే నానో యూరియాలో అధిక పోషకాలు**

**నానో యూరియాతో పంటకు మేలు,అధిక దిగుబడి**

**రైతులు డ్రోన్ స్ప్రే టెక్నాలజి వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ - డా.సత్యశారద**



గీసుగొండ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు నానో యూరియా వాడటం వల్ల పంటలో అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.బుధవారం గీసుగొండ మండలం ఊకల్ హవేలీలో రైతు వేసిన వంకాయ తోటలో డ్రోన్స్ స్ప్రేతో నానో యూరియా



వాడే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీగజాతి కూరగాయలైన సోర, బీర,కాకర,దొండ,దోస,పొట్ల,బోడ కాకర తదితర పంటల్లో ఈ దశలో నేలపై మొత్తం పరుచుకొని ఉండడం వల్ల డ్రోన్ సహాయంతో నానో యూరియా స్ప్రే చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థ్యం పెరిగి మొక్క ఎదుగుదలకు ఉపయోగపడుతుందని,అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు.గుళికల యూరియా వాడడం వల్ల మొక్కకు సరిగా మందు అందక వృదా అవుతుందని తెలిపారు.శాశ్వత తీగజాతి కూరగాయల సాగులో పందిళ్ళ పైన పురుగు మందులు పిచికారి చేయడ సాధారణ స్పీడ్ తో కష్టంతో కూడినపని,అదే డ్రోన్ ద్వారా సులభంగా ఎకరావిస్తీర్ణం పది నిమిషాల్లో పిచికారి చేయవచ్చు.అరటి,బొప్పాయి మునగ లాంటి ఎక్కువ ఎత్తు ఎదిగే ఉద్యాన పంటలో డ్రోన్ ద్వారా పోషకలైన నానో యూరియా,ఇతర పురుగుమందులు సులభతరంగా పిచికారి చేసుకోవచ్చన్నా



రు. నానో యూరి నత్రజనిని మొక్కలకు మరింత సమర్ధవంతంగా అందించే ద్రవ ఎరువు అని,దీన్ని పంటల చురుకైన పెరుగుదల దశలో లీటర్ నీటికి 2.4 మిల్లీలీటర్ చొప్పున కలిపి ఆకులపై పిచికారి చేయాలన్నారు.నానో యూరియా చిన్న కణాల రూపంలో ఉండటం వల్ల మొక్కలు వేగంగా సులభంగా గ్రహిస్తాయన్నారు.దీంతో మొక్కలు బాగా ఎదిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని అన్నారు.అనంతరం రైతులు అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,తహసిల్దార్ రియాజుద్దీన్, ఉద్యాన అధికారి తిరుపతి,మండల వ్యవసాయ అధికారి పి.హరిప్రసాద్ బాబు, ఊకల్ సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్,హెచ్ సి ఓ వేణు,ఎఈఓలు రజినీ, కావ్య,రైతులు పాల్గొన్నారు.

# మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి

**ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలి**

**మోడల్ స్కూల్ లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ





శబరిష్ అధికారులను ఆదేశించారు. బుధవారం భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. ఇటీవల గ్రామానికి మంజూరైన ఇంకుడు గుంతలు నిర్మించనున్న స్థలాన్ని, మురుగునీరు ప్రవహించే కాలువలను, మోడల్ స్కూల్ లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని, స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ గ్రామంలో నుంచి మోడల్ స్కూల్ సమీపంలోకి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండడంపై ఇటీవల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రామానికి మంజూరైన ఇంకుడు గుంతల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించాలని, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. అదేవిధంగా మోడల్ స్కూల్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్షయపాత్ర నుంచి వస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, డిఈ శిరీష, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీతా రాణి, ఎంపీఓ నాగరాజు, ఏపిఓ కుమారస్వామి, గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఏఈ సతీష్, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# సన్నబియ్యం సరఫరా సాఫీగా జరగాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: జనగామలోని రేషన్ షాప్ నంబర్ 18 డీలర్ దాసి సరూప, షాప్ నంబర్ 7 డీలర్ ఆకుల బాలనీల రేషన్ షాపులను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ బియ్యం పంపిణీ, బియ్యం క్వాలిటీ గురించి తెలుసు కొన్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పొందాలని తెలియజేసారు. జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సమయపాలన పాటిస్తూ రేషన్ షాపులు సకాలంలో తెరిచి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డి టి సి ఎస్ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గణపతి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి



### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

### ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

### మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: గణేశుని ఆశీస్సులు అందరిపై ఉండాలని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యానారాయణరావు అన్నారు. స్థానిక ది కాకతీయఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న మహా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని గణపతిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు డింగిరి రాధాక్రిష్ణమాచార్యులు ఎమ్మెల్యేచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేయగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ది కాకతీయఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు శిరూప అనిల్, ఉపాధ్యక్షులు నాగపురి సమ్మయ్య




గౌడ్, మేనం ప్రవీణ్ కుమార్, పైడిపల్లి రమేష్, రేళ్ల కుమార్, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మల్లోజు సతీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సీనియర్ నాయకులు చల్లూరి మధు, అప్పం కిషన్, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

### ఎన్ ఐ యు ఏ. సెక్రటరీ నితేష్ అనిరుత

### డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

### నగరం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్: నగరం లో బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎన్ ఐ యు ఏ సెక్రటరీ నితేష్ అనిరుత



అన్నారు. బుధవారం డిల్లీ నుండి ఎన్ ఐ యు ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎన్ ఐ యు ఏ సెక్రెటరీ మాట్లాడుతూ నగరం లో కాంప్రెషెడ్ బయోగ్యాస్ ప్లాంట్( సి బి జీ) ఏర్పాటు కొరకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) తయారు చేయాలని ఇందుకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ప్రాజెక్ట్ లో భాగం గా సేకరించిన చెత్త పరిమాణాన్ని లెక్కించడం తదితర అంశాల పై సెక్రటరీ తగు సూచనలు చేశారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ప్రచార రథాన్ని ప్రారంభించిన సమ్మక్క పూజారులు

### సమావేశమును విజయవంతం చేయాలి

### పంట నష్టపరిహారం సాధన సమితి

### మండల అధ్యక్షులు అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్



తాడ్వాయి సెప్టెంబర్ 03మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మేడారం, ఊరట్టం, నార్లాపూర్,వెంగళాపూర్, కాల్వపల్లి,బయ్యక్కపేట గ్రామ పంచాయతీలలో ప్రచారం చేయుటకు ప్రచార రథాన్ని బుధవారం సమ్మక్క గద్దేల వద్ద పూజారులుసిద్ధబోయిన మునీందర్,కొక్కెర క్రిష్ణయ్య,అధ్యక్షులు ఆలం కృష్ణార్జున్ పూజలు చేసి అనంతరం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం జాతర పంట నష్ట పరిహార సాధన సమితి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి రైతుల సమావేశం విజయవంతంగా కావాలని తల్లుల గద్దెల వద్ద పూజలు నిర్వహించామన్నారు.ఈనెల 6న జరిగే రైతుల విస్తృతస్థాయి సమావేశాన్ని విజవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి సిద్ధబోయిన శివరాజ్,గొంది శ్రీధర్,ఆలం సమ్మారావు,జంగ హనుమంతరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్, చెంగల సుభాష్,రాదారపు కిరణ్, లక్ష్మీ సమ్మయ్య,గోపాలపురం సతీష్,సంకె ప్రణయ్,చిక్క శేఖర్,బచ్చల బాబురావు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి ప్రత్యేక పూజలు చేసిన పొట్లపల్లి శ్రీధరరావు



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) సెప్టెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలంపల్లగుట్ట గ్రామంలో లంబోధర యూత్ అసోసియోషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధున్ని చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధరరావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం అన్నప్రసాదదాత,పీ ఏ సీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కమిటీ సభ్యులు సందీప్,మేఘన్ విష్ణు,చందు ,సతీష్ సాంబరాజు పాల్గొన్నారు.అదేవిధంగాదేశాయి తండాలోశివాజీ మహారాజ్ యూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవంలో బాగంగా పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహాన్నదాన కార్యాక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు భూక్య అజయ్,జవహర్ లాల్,మోహన్,శ్రీకాంత్,సురేష్, మోతిలాల్, సంతోష్, కర్టిక్,అఖిల్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురంలో రజక బజారులో వరసిద్ధి వినాయకుడు కి ప్రత్యేక పూజలు

## భక్తులను ఆకట్టుకున్న ప్రత్యేక పూజ

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ని రజక బజారులో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడికి వినూత్న రీతిలో పూజలు నిర్వహిం చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ కూ సం సాంబశివరావు సత్యవతి దంపతుల చేతుల మీదుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది 1000 నామాల పూజ ఘనంగా జరిగినది అనంతరం ప్రసాదాలను నైవేద్యం వైవిధ్యభరితమైన ప్రసాదాలను సమర్పించడం ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. పూజారి శ్రీధర్ అర్చకులు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ





కార్య క్రమంలో కమిటీ సభ్యులు కమిటీ మహిళలు భక్తులకు అన్ని విధాల సహకరించటం జరిగినది ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నపు నరసింహ చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రు గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్తయ్య కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కొండపర్తి రామ సాయి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వినాయకుని మండపం వద్ద మహా అన్నదానం

గణపురం రూరల్ సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని రామాలయ వీధి. లో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం గాజర్ల చింటూ గౌడ్ ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమానికి. సుమారు 500 మంది భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్. మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్. బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి. మోటపోతుల చందర్ గౌడ్. గణపతి విగ్రహ దాత కాంబత్తుల ప్రభాకర్, శ్రీరామ యువజన సభ్యులు పాల్గొన్నారు.



# వాజేడు మండలంలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

### నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు

### అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు


### ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

### ములుగు జిల్లాలో వరుస తనిఖీలు

### మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ

### అందుబాటులో ఉండి సేవలు అందించాలి

వాజేడు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు మీసేవ కేంద్రాలను ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండాలని జి ఎస్ డి గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని



ఆదేశించారు. మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ,నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతులు రాత్రి నుండే పడిగా పులు

## రాత్రి మొత్తం గోధుమ దగ్గరే బస

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్, సూర్య: చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో యూరియా కోసం అవే కష్టాలు వారం రోజుల నుంచి తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులు బుధవారం మూడు గంటల ప్రాంతాన ఒక యూరియా లోడ్ వచ్చింది అని తెలవగానే , గురువారం తెల్లవారుజాము వరకు రైతులు యూరియా కోసం సొసైటీ గోదాం దగ్గర,కాపు కాస్తున్నపరిస్థితి, చీకటిలో విష పురుగులు,దోమలు, ఎంత భయంకరమైన వాతావరణం వున్నప్పటి కి రైతులు యూరియా కోసం బరిస్తూనే వున్నారు. యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు అని రైతులు ఎదురుచూస్తున్నారు..

# అక్రమంగా యూరియా బస్తాలు ఎత్తుకెళ్లిన వారిపై కేసు

మరిపెడ,సెప్టెంబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):అక్రమంగా సొసైటీ గోదాములోకి ప్రవేశించి యూరియా బస్తాలు అపహరించిన వారిపై మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్న క్రమంలో సొసైటీ కార్యాలయంలోకి సొమ్ల తండాకు చెందిన అజ్మీరా వనిత,రేఖ్యా తండాకు చెందిన బాణోతు రవి, పగిడిల నరేష్,భూక్యా హర్బజన్ సింగ్,గూగులోతు సుమన్,బాధవతు నాన్పు తో పాటు మరికొందరు అక్రమంగా చొరబడి 86 బస్తాల యూరియాను ఎత్తుకెళ్లారు.ఈ విషయమై మరిపెడ మండల వ్యవసాయాధికారి పిర్యాదు మేరకు వారందరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియాను అందించుటకు అధికారులందరూ కృషిచేస్తున్నారని, కానీ కొంతమంది వారి అవసరానికి మించి యూరియాను తరలిస్తున్నారన్నారు.దీనితో అవసరం గల రైతులకు సరిపడ యూరియా అందడంలేదనీ,అన్నదాత సంయమనం పాటించి, అధికారులకు సహకరించి తమ అవసరాలకు సరిపడిన యూరియాను మాత్రమే తీసుకోవలసిందిగా కోరారు.

# కాళేశ్వరాలయంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు



కాళేశ్వరం సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వంకిం వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మణ్ నారాయణ, కుర్సంగి లిలాదేవి, నేనావత్ రాంబాబు నాయక్ దర్శించుకున్నారు.అర్చకులు మర్యాద పూర్వక పూర్ణకుంభ స్వాగతం పలికి.స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు..అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్. మహేష్ ఉప ప్రధానార్చకులు పనకంటి నగేష్ , అర్చకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**మిల్లెట్ యూనిట్ను దేశవ్యాప్తంగా బ్రాండ్గా తీర్చిదిద్దాలి**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,**

**స్రాన్ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఐఎఫ్ఎస్ బృందం**

**మండలంలో సుడిగాలి పర్యటన**

**ఉన్నత పాఠశాల ప్రాథమిక**

**ఆరోగ్య కేంద్రం మిల్లెట్ యూనిట్ సందర్శన**



గణపురం, సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని స్రాన్ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఐఎఫ్ఎస్ బృందం అన్నారు. బుధవారం స్రాన్ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె. రెడ్డి, ఐఎఫ్ఎస్, బృనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ లు గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల చెల్పూర్ మిల్లెట్ యూనిట్ లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఆరాతీశారు.అన్ని వార్డులను పరిశీలించి, ప్రజలు ఎలాంటి వ్యాధుల కారణంగా వైద్య సేవలు పొందుతున్నారో వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు తమ పిల్లలవలే చూడాలని సూచించారు. 6వ తరగతి,10వ తరగతి విద్యార్థులతో ముకాముఖి నిర్వహించి వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఆర్మీ, పోలీస్ అవ్వాలనుకుంటున్నారని చెప్పగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన మోడల్స్ను పరిశీలించి, సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగేలా మార్గనిర్దేశం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.బడిబాటలో బడికిరాని పిల్లలను ఎంతమందిని చేర్పించారో, టైమ్ టేబుల్, డ్రిల్ పీరియడ్లు, యోగా తరగతులు నిర్వహణపై విచారించారు. బడి ఈడు పిల్లలు బడికి రాకుండా ఉండొద్దని సూచించారు. అలాగే విద్యార్థులకు వైద్యులు కావడానికి ఎలా చదివారో, సన్నద్దత ప్రత్యక్షంగా చెప్పేలా వైద్యులతో ముకాముఖి ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారిని ఉన్నతస్థాయి పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ను సందర్శించి, మిల్లెట్స్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ యూనిట్ను దేశవ్యాప్తంగా బ్రాండ్గా తీర్చిదిద్దాలని, టాటా మాదిరి ప్రసిద్ధ లోగో రూపొందించాలని సూచించారు. యూనిట్లో తయారైన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించారు.మిల్లెట్స్తో చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించారు.యూనిట్ నిర్వహణ బాగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపిడిఓ ఎల్ భాస్కర్ ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# గణేష్ మండపాల వద్ద ఘనంగా మహా అన్నదానం



చిట్యాల, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్: గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద బుధవారం కుంకు మార్చన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కోడెల సదానందం పద్మ దంపతుల ఆధ్వర్యంలో, గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో జడల్ పెట్ శివారు భీష్మనగర్ లో బండారి శ్రీనివాస్ సుజాత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి విఘ్నేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఈగ రాజేందర్, కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్, క్యాతరాజు మల్లేష్, ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, కోడెల రాజమల్లు, రాయిని శ్రీకాంత్, కోడెల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలు సంపాదన కొరకు కాదు ప్రజా సేవ కొరకు

# 2003లో దేవాదుల మొదటి దశప్రారంభమయ్యాయి

**29 కోట్లతో మల్లన్నగండి కుడి కాలువ నిర్మాణం పూర్తి**

**నా చివరి శ్వాస వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా**

**మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఒకప్పుడు రాష్ట్రంలోనే అత్యంత కరువు ప్రాంతమైన జనగామ నేడు రాష్ట్రంలోనే ఎక్కువ వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తున్నదిగా మారిందని దానికి కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమే నని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం గండీరామారం మల్లన్న గండి రిజర్వాయర్ నుండి 29 కోట్లతో నిర్మించిన కుడి కాలువ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలువను ప్రారంభించి కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేశారు. అనంతరం ఆర్డిఓ డిఎస్ వెంకన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎడారి వంటి పరిస్థితుల్లో జీవిస్తున్న రైతుల సంక్షేమం కోసం ఇంత భారీ ఎత్తున నీటిని విడుదల చేయడం నిజంగా ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఇది కేవలం ప్రాజెక్టు నుండి నీటి విడుదల కాదని వందలాది కుటుంబాలకు కొత్త జీవం పోసే అభివృద్ధి అని పేర్కొన్నారు. రైతు క్షేత్రంలో పచ్చదనం కాసేలా చేసిన ఈ సాహసం అనుభవజ్ఞుడైన నాయకుడు కడియం శ్రీహరికి సాధ్యమన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రతిసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడల్లా ఆయన అంతే అభిమానంతో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 800 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి





జరిగిందన్నారు. ముఖ్యంగా100 పడకల ఆస్పత్రి, డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజీ, రహదారుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తనదైన శైలిలో అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చారన్నారు.ఆయన నియోజకవర్గానికి ఒక తండ్రిగా ప్రజలకు అండగా తన ఆరోగ్యం గురించి కూడా ఆలోచించకుండా ప్రతిరోజు నియోజకవర్గం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ వద్దకు రావచ్చునని అన్నారు. ప్రజల కోసం అందుబాటులో ఉండడం తమ కుటుంబానికి ఆనవాయితీగా మారిందని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.29 కోట్ల నిధులతో నిర్మించిన మల్లన్న గండి రిజర్వాయర్ కుడికాలు ద్వారా 11 గ్రామాల్లో గల5600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించనుందని తెలిపారు. ఈరోజు తనకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆనంద వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎతైన ప్రాంతాలకు తాగునీరు అందించాలని ప్రారంభించిన ప్రాజెక్టు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఆనాడు దేవాదుల పేరుతో కడియం శ్రీహరి కొత్త డ్రామా ఆడుతున్నారని కొంతమంది విమర్శలు చేశారని ఆనాడు విమర్శ చేసిన వారికి నేడు కాలువల ద్వారా పారుతున్న గోదావరి జలాలు చూసి జ్ఞానోదయం అయ్యిందని అన్నారు. ఒకప్పుడు తొండలు గుడ్లు పెట్టలేని భూమిలో నేడు బంగారం పండుతుందని దానికి కారణం దేవాదుల ఎత్తిపోతల పథకమేనని అన్నారు. ప్రాంతంలోనే అత్యంత కరువు ప్రాంతం అయినా జనగామ నేడు పంట పొలాలతో సస్యశ్యామలం అయింది అంటే దానికి కారణం దేవాదుల ప్రాజెక్టు అని వెల్లడించారు గత ప్రభుత్వం



దేవాదుల ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. దేవాదుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి కాలువల వెంట తిరుగుతూ వెంటపడి పనులు చేయిస్తున్నానని తెలిపారు. దేవాదుల మూడవ దశ 6 ప్యాకేజీ ద్వారా నాలుగు నియోజకవర్గాల్లో 78000 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే సవరించిన అంచనాలతో 1015 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏడాదిలోపు ప్యాకేజీ 6పనులు పూర్తి చేసి చూపిస్తానని అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మాత్రమే కాదు ఉమ్మడి జిల్లా అభివృద్ధి చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆ విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి మన నియోజకవర్గంపై చూపిస్తున్న ప్రేమకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లన గండి ఎడమ కాలువ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఎమ్మెల్యేను కోరగా మూడు నెలల్లో ఎడమ కాలువ పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో తన సొంత ఖర్చులు 9 లక్షలతో ఈ కాలువపై సర్వే చేయించడం జరిగిందని ఇప్పుడు ఎంపీ,ఎమ్మెల్యే ద్వారా కాలువ నుండి సాగు నీటిని విడుదల చేయడం తనకెంతో సంతోషంగా ఉందని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జూలకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పిఎసి ఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్, రెడ్డి తీగల కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్, డిఈ సంపత్, ఏఈ యాసర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# వెంకటాపురం వాజేడు, మండలాలలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

**నిర్ణీత రుసుము కంటే**

**ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు**

**ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

**ములుగు జిల్లాలో వరుస తనిఖీలు**

**మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ**


**అందుబాటులో ఉండి సేవలు అందించాలి**




వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్: వాజేడు మరియు వెంకటాపురం (నూ) లోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్ర పురం, మోర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఇప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎస్ డి గైడ్లెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించడం జరిగింది ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో



ఉండి అన్ని రకాల మీసేవ,భూభారతి మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించడం జరిగింది మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు.వాజేడు వెంకటాపురం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలపడం జరిగింది కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి



తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించడం జరిగిందినిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ నర్సింగ్ హోమ్ లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 03(మేజర్ న్యూస్ సూర్య):** హుస్నాబాద్ నియోజకవర్గ గ్రామీణ ప్రాంత ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు మరింత చేరువయ్యేందుకు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సుధాకర్ మెమోరియల్ నర్సింగ్ హోమ్ ఆరోగ్యశ్రీ తో అనుసంధానించబడినది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో బుధవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను డా. తిప్పని సుధాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు శుభవార్త అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా గుండె, మూత్ర సంబంధిత సమస్యలు, డయాలసిస్, మెడికల్, సర్జికల్ తదితర సమస్యలకు వైద్యాన్ని పొందవచ్చున్నారు. ఈ మేరకు పేద ప్రజలు ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డా. సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల రాజకీయ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బబ్బూరి దంపతులు





**దేవరుప్పుల సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కమిటీ శాశ్వత విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు హాజరయ్యారు. మొదట విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాధుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీక. ఇలాంటి కార్యక్రమంలో బాగస్వామ్యులు అవ్వడం ఆనందంగా ఉంది. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం. భక్తుల సేవలో యువత ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ దంపతులను శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మల్లికార్జున గజాణన మండలి సభ్యులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

- ఏజెన్సీలోని ప్రధాన రహదారులకు శాఖపరమైన అడ్డంకులు తొలగిస్తాం
- మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్








**కొత్తగూడ సెప్టెంబర్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)** : ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటామని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు. బుధవారంరోజున కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, అన్నారు, శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా భక్తుల కు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం గుంజేడు దేవాలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్నటువంటి ప్రధాన రహదారులను త్వరలోనే పూర్తి చేస్తామని, ఆయన తెలిపారు. అదేవిధంగా యూరియా పట్ల రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని. రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాత్రి సమయంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్ నిర్వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన యూరియా మనకు సరిపడా రాకపోవడం వల్ల కొరత అనేది ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారేంటి లను తప్పక అమలు చేస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు దనసరి సీతక్క, నేను కలిసి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, ప్రధాన అనుచరుడు ఎస్. కె సల్మాన్ పాష, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, భూర్క నరేందర్, కళ్యాణ్, బోడ ఈర్య, హలవత్ సురేష్,చెన్నూరీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత మండపానికి సమ్మి గౌడ్ చిలువేరు విరాళం





**కేసముద్రం,సెప్టెంబర్ 3:** కేసముద్రం మండలం, చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, తండ పెద్దలు శాశ్వత వినాయక మండపం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను గత సంవత్సరం కోరగా స్పందించిన సమ్మయ్య గౌడ్ మాట ఇచ్చి,ఇచ్చిన మాట ప్రకారం వారు ఏర్పాటు చేసుకున్న శాశ్వత వినాయక మండపానికి బుధవారం విరాళం అందజేశారు.

ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆ ఏకదంతుని మండపం ఏర్పాటులో నేను భాగస్వామిని అయినందుకు చాలా సంతోషంగా ఉందని, మీరు భక్తితో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం పట్ల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... అన్నా అని అడిగిన వెంటనే స్పందించి మాకు విరాళం అందజేసిన సమ్మయ్య గౌడ్ కు, ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ లాలు,బానోత్ రాజు, బానోత్ అశోక్,మాలోత్ బాలు, గుగులోత్ బాలు, బానోత్ హచ్చు,బానోతు రవి,భూక్య బాలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

- మాజీ సర్పంచ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు
- అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు దంపతులు



**కేసముద్రం, సెప్టెంబర్ 3:** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పెద్ద బజార్ లో ఏకదంత వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు దంపతుల సహ కారంతో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు అల్లం రమ నాగేశ్వర్ రావు దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరి ంచారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, ఆల్లం నిరంజన్, ఎండీ తాజోద్దీన్, ఎండీ రషీద్ ఖాన్, తోనుపునూరి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి ధరావత్ బాలు నాయక్,తరాల సుధాకర్, బానోత్ బాలు నాయక్, రాపోలు శ్రీనివాస్,బోడ విక్కి,ఆగే చిన్న వెంకన్న, కుమార స్వామి,గొట్టం రమేష్,కనుకుల రాంబాబు, వెలిశాల కమల్,ఎండీ నవాజ్ అహ్మద్, పిల్లి రమేష్, తోట అఖిల్ కుమార్, కోదండ పాణి,పరకాల కుమార్, భూక్య అరుణ్, లకావత్ భరత్, భూక్యా జగన్,కొట్టే రాకేష్,హరికృష్ణ, యశ్వంత్,గార్ల సాయి, అభి, ఖ్యాతి చరణ్, ఎండీ సమీర్,ప్రేమ్,రాజ్ శేఖర్, ఎండీ రఫీ, విక్రమ్, ప్రణీత్, ఎండీ నూరొద్దిన్, దినేష్, రోహిత్,తరుణ్,విష్ణు,చందు,కమల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతోనే అన్నీ సాధించగలిగాం

**గార్ల సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ ( సూర్య ):** ఐక్యమత్యంతోనే అన్నీ సాధించగలుగుతున్నామని తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుసేన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఫోటోగ్రఫర్ లు అందరూ ఒకే కుటుంభమని ఎవరికి ఆపద వచ్చిన రాష్ట్రం అంతా స్పందిస్తారని అందరి ముందు ఐక్యతతోనే కుటుంభ భరోసా పధకం తెరమీదకు తీసుకురాగలిగామని ఆయన అన్నారు. అందులో భాగంగా గార్ల మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రఫర్ జంజీరాళ్ల భాస్కర్ భార్య జంజీరాళ్ల సావిత్రి ఇటీవలకాలంలో మృతిచెందగా వారి కుటుంబానికి సంఘం తరుపున 141వ ఆర్ధిక సహాయం లక్ష అరవై వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ అందరూ కుటుంభం పై బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ప్రతీ ఫోటోగ్రాఫర్ కోసం సంఘం కృషిచేస్తుందని సంఘానికి అందరూ సహకరించాలని ఐక్యమత్యంతో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి ధీటుగా ప్రతీ ఫోటోగ్రాఫర్ ముందుకు వెళ్లాలని, ప్రతీ రోజు కొత్తగా నేర్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మండల అధ్యక్షులు బల్లెం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆరుగురు సభ్యులు ఉన్న మండలాన్ని ముప్పై ఐదు మంది సభ్యులుగా తీర్చిదిద్దుకున్నామని యూనియన్ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని అన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటామని హామీ ఇచ్చారు. నూతనంగా ఫోటోగ్రఫీ నేర్చుకునేవారికి రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ జిల్లా అధ్యక్షులు తోట సుభాష్ లు జిల్లా శాశ్వత సభ్యత్వం కార్డులు అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా అధ్యక్షులు తోట సుభాష్ గౌరవాద్యక్షులు లక్ష్మణ్ ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాల కుటుంభ భరోసా రాష్ట్ర ఇంచార్జి సూరిబాబు మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ కుటుంభ భరోసా ఇంచార్జ్ బాబూరావు మానుకోటజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఫక్రుద్దీన్ గార్ల మండల అధ్యక్షులు దుర్గప్రసాద్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ కోశాధికారి ప్రశాంత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లారావు మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యుడు బల్లెం కిరణ్ సత్యనారాయణ మానుకోట మండల అధ్యక్షులు షరీఫ్ కార్యదర్శి వంశీ డోర్నకల్ మండల అధ్యక్షులు విజయ్ భాస్కర్ కార్యదర్శి రవి కోశాధికారి కొండల్ మరిపెడ మండల అధ్యక్షులు జాటోతు నరేష్ శేఖర్ గార్ల మండల ఫోటోగ్రాఫర్లు విజయ్ సతీష్ కిరణ్ రమేష్ శ్రీనివాస్ రెడ్డి రవీందర్ వీరన్న మహేష్ ప్రభాకర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహా అన్నప్రసాదం

- గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 03):-** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. బుధవారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నప్రసాదం దాత దుబ్బాక బాలయ్య -పద్మ దంపతులు రాఘవేంద్ర బిజానకి, మెట్టు సురేష్ -వందన,, మనుమడు ఆర్యన్ తేజ్, మనుమరాలు ధ్రువంషా, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , మంచి కట్ల రాజేష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, నార్ల సాయి, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

# కొత్తపేటలో ఎరువుల దుకాణం సీజ్



**బయ్యారం / సెప్టెంబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య)** బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో శ్రీ దివ్య ఫెర్టిలైజర్ దుకాణాన్ని సీజ్ చేసినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీ తెలిపారు. షాపు నిర్వాహకుడు శేఖర్ 115 బస్తాల యూరియాని అక్రమంగా విక్రయించగా విషయం తెలుసుకున్న అధికారులు కేసు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేస్తున్నట్టు తెలిపారు.ఎరువుల చట్టానికి విరుద్ధంగా వ్యవహరించారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఏఈఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# చిరంజీవి శివాన్ష్ గౌడ్ ను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన అనగాని రాజు - మౌనిక దంపతుల కుమారుడు చిరంజీవి శివాన్ష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న. ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ వాసర్ల అశోక్ మొటికే చంద్రశేఖర్ మోటికె శ్రీహరి దర్మాజి మండల యూత్ ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ హరీష్ పాలకుర్తి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లోడంగి అశోక్ రమేష్ వేణు రాకేష్ గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# అధిక ధరలకు కంకరను విక్రయించే క్రషర్లపై కఠిన చర్యలు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 03 (మేజర్ న్యూస్ సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టే వారికి అధిక ధరలకు కంకరను విక్రయించే క్రషర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహశబరిష్ అధికారులను ఆదేశించారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి వివరాలు, బిల్లుల చెల్లింపులకు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కంకర ఒక ట్రిప్పు రూ.4200 తీసుకుంటున్నారని లబ్ధిదారులు చెప్పగా, కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన ధరలకే ఇంటి నిర్మాణ సామాగ్రిని విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. ధర్మసాగర్ మండలంలోని ఉనికిచెర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ఇసుక బజార్ ను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కంకర, ఇసుక, స్టీల్, సిమెంట్, ఇటుక తదితర సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రైతులందరికీ సరిపడ యూరియా అందించాలి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాయిలు**
**- కేంద్ర రాష్ట్ర వైఫల్యాలకు నిదర్శనగా రైతుల రాస్తారోకో**

**నెల్లికుదురు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య)** వ్యవసాయంలో అదను పోయాక యూరియా అందిస్తే ఏం ప్రయోజనం ఉంటుంది రైతులందరికీ వెంటనే సరిపడా యూరియా అందించాలనిఅఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల రైతులు సరిపడా యూరియా అందట్లేదని రైతులందరూ రోడ్డుమీదికి వచ్చి రాస్తారోకో నిర్వహించారు.అనంతరం సాయిలు మాట్లాడుతూ మండల కేంద్రంలో 1000 మంది రైతులు యూరియా కోసం క్యూకడితే 60 బస్తాలు మాత్రమే రావడంఎంత దురదృష్టకరమో అనిఅన్నారు. రైతాంగానికి సరిపడ యూరియా అందించినట్లయితే రైతులందరూ పోరాటానికి దిగవలసిందే అని అన్నారు.వెంటనే అధికారులు స్పందించి ఐదు లారీల యూరియా తెప్పిసే రైతులందరికీ యూరియా సరిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాశంవెంకటేశ్వర్లు, భూక్యబాలాజీ,భూక్యజగన్,శంకర్,సంతోష్,అరుణ ,బుజ్జి,మంగమ్మ,పద్మ రైతుల పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయం

**- మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**ఆత్మకూరు సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):** బుధవారం భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ సర్కిల్ లో జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు.కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు ఇర్సుడ్ల సదానందం మండల ప్రధాన కార్యదర్శులు రవ్వ శివప్రసాద్ బయ్య పైడి మాజీ ఎంపిటిసిలు బయ్య రమ రాజు మానగాని శంకర్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఉగా సాయి కృష్ణ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య బొల్లపల్లి రాజు బూత్ అధ్యక్షులు బూర దశరథం కోరుకొప్పుల ప్రశాంత్ బయ్య శ్రీనివాస్ కుక్కల కుమారస్వామి వెల్దే అయోధ్య బోయిని రాజ్ కుమార్ కుక్కల సదయ్య టెంకురాల రామారావు భయ్యా అఖిల్ గుండెబోయిన రఘుపతి భయ్యా బిక్షపతి ఊకంటి శ్రీనివాస్ రెడ్డి కోరుకొప్పుల సురేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గుడికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే పల్లా కు ప్రత్యేక పూజలు**



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 03):-** జనగామ పట్టణ కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. గత సంవత్సరం ఆలయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చానని గుర్తుచేశారు. ఆ క్రమంలో ఆలయ అభివృద్ధి కోసం వెంటనే షెడ్ నిర్మాణానికి అభివృద్ధి నిమిత్తం ఎమ్మెల్యే లక్ష రూపాయలు అందజేశారు.అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే , భక్తులు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని రకాల సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# మహా అన్న ప్రసాదం కార్యక్రమం



**జనగామ టౌన్ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య** గిర్నిగడ్డ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో 47వ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నప్రసాద దాత బుక్క ఈశ్వర్ కమిటీ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి బింగి రమేష్ శివరాజ్ యాదవ్ మంగళంపల్లి హరికృష్ణ బొడ్డు రాము నీల సందీప్ నీలో కార్తీక్ నీల సాయి నారం శ్రీధర్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

# లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**హసన్ పర్తి, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య).** అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న అని, తృప్తిగా భోంచేసిన వాళ్ళు ఇక చాలు యని, అన్నదాత సుఖీభవ యని అనడం ద్వారా మనకెంతో తృప్తి, ఆనందం లభిస్తుందని వాసవి క్లబ్స్ ఐపిసి చకిలం. రాజేశ్వర్ రావు అన్నారు. వాసవి వారోత్సవాలలో భాగంగా బుధవారం వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో భీమారంలోని లార్డు వృద్ధాశ్రమంలో సంద్రు నాగేందర్ అధ్యక్షతన అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. హసన్ పర్తి క్లబ్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా రీజియన్, జిల్లా, అంతర్జాతీయ స్థాయిలో అవార్డ్సు అందుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సీ హెచ్. పురవర్ధన్, కోశాధికారి ఎన్ మాధవశంకర్, మాజీ అధ్యక్షులు చిదర కరంచంద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**పాలకుర్తి సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి శాంతి నగర్ క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పెండ్లి శోభన్ బాబు, బండి హరీష్, కమ్మగాని సుధాకర్ సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బొద్దున సందీప్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని, అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి. అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. గత 45 సంవత్సరాల నుంచి క్రాంతి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.




కుంకుమ పూజలు కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు నంగునూరు మహేష్, ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, కోశాధికారి బండి యాకన్న, సభ్యులు బండి కిరణ్, గజ్జెల్లి వెంకటేశ్వర్లు, బండి మధు, ఎండి. తాయారు, చిలివేరు గజేందర్, పెనుగొండ సోమేశ్వర్, కమ్మగాని శ్రవణ్ కుమార్, చిలుకమారి శ్రీధర్, అక్కిన పెల్లి ప్రవీణ్, ఎండి అజారుద్దీన్, అనుముల నరేష్ రావు, బెల్లి దిలీప్, సలేంద్ర శంకర్, చిట్యాల మధు, చిట్యాల సాయి, చిలకామారి శివ, బచ్చు శ్రీకాంత్, ముత్తోజు రాము, కత్తుల ఆంజనేయులు, వంగ అశోక్, గూళ్ల రమేష్, అనుముల సోమిరెడ్డి, కమ్మగాని ఉమా మహేష్, వీరమనేని రాజేశ్వరరావు, చిట్యాల యాకేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

## చరిత్రలో నిలిచిపోయే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు

**కొడకండ్ల, సెప్టెంబర్3 మేజర్ న్యూస్(సూర్య)** కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలోబిసి నాయకులు మాట్లాడుతూ మన తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్రఅసెంబ్లీలో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించబడింది. ఇది సాధారణ నిర్ణయం కాదు, ఇది దశాబ్దాలుగా బి.సి.లు ఎదురుచూస్తున్న కల నెరవేరిన రోజు ఇది. ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు సమాన హక్కుల కోసం పోరాడాయి, సమాజంలో రాజకీయాల్లో తమకు తగిన స్థానం రావాలని ఆరాటపడ్డాయి. కానీ ఆకల ఎప్పుడూ నెర వేరలేదు. నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని బి.సి.ల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే వెనుకబడిన వర్గాలకు నిజమైన న్యాయం సాధ్యమవుతుందని ఈ తీర్మానం మరోసారి నిరూపించింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బి.సి.ల పాలనలో పాలుపంచుకునే అవకాశాలు విస్తరించబోతున్నాయి. ఇది సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశగా ఒక గొప్ప అడుగు. రాజకీయంగా సామాజికంగా కొత్త దారులు బి.సి.లకు తెరుచుకోబోతున్నాయి. ఈ నిర్ణయం తెలంగాణ చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతుంది. ఎందుకంటే, ఇది కేవలం ఒక వర్గానికి గౌరవం కల్పించడం మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ధర్మమని చాటి చెప్పింది. కాంగ్రెస్ మాత్రమే నిజమైన సమానత్వం సాధ్యమని, అందరికీ న్యాయం జరిగేలా చేస్తుందని బుధవారం మరోసారి నిరూపితమైంది. ఈ సందర్భంలో, బిల్లును ఆమోదింపజేసి బి.సి.లకు గౌరవం కల్పించినందుకు మా ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గేకి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ఎప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలబడ్డారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు. మన తెలంగాణను సమానత్వ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, తెలంగాణకు ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకుని క్రమం తప్పకుండా మార్గదర్శనం చేస్తున్న శ్రీమతి మీనాక్షి నటరాజన్ కి కృతజ్ఞతలు.. అలాగే, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు, రాష్ట్ర మంత్రివర్గంలోని ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. వీరి సమష్టి కృషి వల్లే ఈ చారిత్రాత్మక తీర్మానం సాధ్యమైంది.. ఇకపై బి.సి.లు రాజకీయంగా, సామాజికంగా కొత్త శక్తిగా నిలబడతారని, వారి కలల తెలంగాణ సాకారమవుతుందని నమ్ముతున్నాను. ఇది కేవలం ఆరంభం మాత్రమే భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, న్యాయం సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తుంది.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మసురం రవిందర్ జిల్లా కార్యదర్శి బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ ఏఎంసీ డైరెక్టర్లు దేశగానినాగరాజు, వలబోజు రమేష్ ,నామాల ఈదయ్య, మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్. మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ దూలం సతీష్ సీనియర్ నాయకులు నాయిని కనకయ్య. ఉప్పలయ్య, హక్య తండా మాజీ సర్పంచ్ రాగ్యా, రామ్ కోటి, జలగం సోమయ్య సమ్మయ్య హక్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు చందులాల్ నాయక్, శ్రీనివాస్ రవీందర్ వీర్యానాయక్ పాల్గొన్నారు..



## యూరియా కోసం అన్నదాత అగచాట్లు



**తరిగొప్పుల సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య** తరిగొప్పుల మండలంలోని 15 గ్రామ పంచాయతీల రైతులు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల రైతులు బుధవారం రోజున మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద రైతులు షాపు నుంచి రోడ్డుపైకి బారులు తీశారు కొంతమంది రైతులు ఎండ వేడిమికి తట్టుకోలేక క్యూ లైన్ లో చెప్పులను వరుసలో పెట్టి తమ లైన్ కొనసాగించారు ఒక ఆధార్ కార్డు కు ఒకటే యూరియా బస్తా ఈయడంతో రైతులు అసహన వ్యక్తం చేశారు ఒక యూరియా బస్తా ఏ పంటకు సరిపోవని ప్రతి రైతుకు సరిపడా యూరియాను రైతులందరికీ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హెూమం





**హసన్ పర్తి, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్, (సూర్య).** నగర పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి గాంధీనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిన నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాబుధవారం 8వ రోజు తెల్లవారుజామున 4 గంటలకు దహనం రమేష్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో మహా గణపతి హెూమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ అధ్యక్షులు దికొండ బిక్షపతి సుధారాణి, ఆరెల్లి వెంకటస్వామి జయప్రద, చెన్నూరి శ్రీనివాస్ శ్వేత, నల్ల కిరణ్ సోనీ, చెన్నూరి శ్రీకాంత్ జయలత, ఎలిగేటి వెంకటేశ్వర్లు కవిత, ఆరెల్లి నాగరాజు పావని, ఆడేపు చంద్రమోహన్ వరలక్ష్మి, చేరాల రవీందర్ సుజాత, ఆరెల్లి లక్ష్మణ్ జాహ్నవి, కుంభాకర్ సాయి వైష్ణవి, మండల రాజేందర్ సంధ్యారాణి, వల్లూరి వెంకటేశ్వర్లు కవిత, శీలం రమేష్ స్వరూప, చేరాల ఉమామహేశ్వర పల్లవి దంపతులు మరియు అఖిల్, భరత్, తదితర కాలనీవాసులు పాల్గొనడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# యూరియా కోసం రైతుల ఇబ్బందులు

## - రైతుల పక్షాన జాతీయ రహదారిపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర
## - కక్షపూరిత రాజకీయం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్
## - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**శాయంపేట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య :** యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే లేకుండా చూసుకోవాల్సినది పోయి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, యూరియా కొరతను వెంటనే నిర్మూలించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి బుధవారం మండలంలోని మాందారి పేట జాతీయ రహదారిపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే రైతు బాధలను పట్టించుకోకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చలు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తుంద విమర్శించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా నిలబెట్టేందుకు కెసిఆర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి రైతులు పండించే పంటలకు నీటి కొరత లేకుండా చేశాడని, అలాంటి నాయకుడి పై సిపిఐ విచారణ చేపట్టాలని రేవంత్ సర్కార్ చేసిన కుట్రలు వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పదం లో నడిపించి రైతులకు కరెంటు కష్టాలు లేకుండా, యూరియా కొరత



లేకుండా, రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు సంక్షేమం కొరకు పాటుపడ్డ నాయకుడు కేసీఆర్ అని, తన 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నాడని అన్నారు. శాసనసభ సమావేశాలు పెట్టి ఘోష్ కమిషన్ వేశారని, ఆ చెత్త కమిషన్ ఏకపక్షంగా ఇచ్చిన అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని, అది చాలాదన్నట్లు సిబిఐ విచారణ చేపట్టాలని చెప్పడం దుర్మార్గం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జేబు సంస్థలకు కాలేశ్వరం ప్రాజెక్టు ఇవ్వడం అంటే ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి కెసిఆర్ ఇమేజ్ ని పగల చేయదానికి కుట్ర పన్నారని విమర్శించారు. రైతులకు యూరియా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం బే షరతుగా రైతులకు క్షమాపణలు చెప్పాలని, కెసిఆర్ పై వేసిన సిపిఐ విచారణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని యూరియా సరఫరా కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా రైతుల



ఆయనను కలిసి వారి బాధలను వెలిబుచ్చుకున్నారు. వారి బాధలను విన్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మండల వ్యవసాయ అధికారి గంగా జమునతో ఫోన్లో మాట్లాడి ఒక సిస్టం ప్రకారం ఏ గ్రామంలోనైతే రైతులకు యూరియా చేస్తున్నారో పద్ధతి ప్రకారం రైతులకు టోకెన్ సిస్టం పెట్టి యూరియాలు అందచేయాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారేపల్లి నందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, గాజే రాజేందర్, గడిపే విజయ్, కొమ్ముల శివ, దాసి శ్రావణ్ కుమార్, రంగు మహేందర్, శ్రీనివాస్, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 108 రకాల ప్రసాదాలతో పూజ కార్యక్రమాలు

**జనగామ టౌన్ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య :** ఈరోజు సాయంత్రం జనగాం పట్టణం సిద్దిపేట రోడ్ లో గల వికాస్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సాయంత్రం పూజ కార్యక్రమంలో మహిళా మణులందరూ కలిసి 108 రకాల ప్రసాదాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ పూజారి లక్ష్మి ప్రసాద్ శర్మ, కాలనీ అధ్యక్షులు తుకారాం, గణేష్ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పూజ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు మరిపెల్ల రవిప్రసాద్, వెంకటేశ్వర్లు,భూమస్వామి, ఫుల్ చందు, రఘు, ప్రకాష్ యాదవ్, రవి, సిద్ధారెడ్డి, రాము, మధు సాయి, కాలనీ మహిళా మణులు,, పిల్లలు పాల్గొన్నారు.



## ఘనంగా కుంకుమార్చన పూజ కార్యక్రమం



**పాలకుర్తి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా జనగామ రోడ్డులోని విఘ్నరాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రొచ్చారణ మధ్య వివిధ రకాల పూజలతో అలంకరణలతో పూజలు అందుకుంటున్న శ్రీ విఘ్నరాజా ఉత్సవ కమిటీ విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల భాగంగా బుధవారం మహిళలకు మహా కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 80 మంది మహిళలకు పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు నంద సమ్మయ్య, అధ్యక్షులు పెద్దూరి శంకరయ్య, కమిటీ సభ్యులు శ్రీపాద ఉప్పలా చారి, కాటబత్తిని సోమన్న, శ్రీపాద సోమేశ్వర చారి,మారోజు ఉపేంద్ర చారి,శ్రీకాంత్,గుడ్ల రాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై జక్కుల పరమేశ్వర్
### - జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



**శాయంపేట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య :** దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై పాల్గొని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా సమాజ శ్రేయస్సు కొరకు మంచి అలవాట్లు చేసుకుని, చదువులో ముందుండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న మంచి,చెడుపై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చదువులో ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎస్ఐ కుమారస్వామి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎసల్ల అప్పయ్యకు వృక్షశాస్త్రంలో డాక్టరేట్

### - అప్పయ్య ను మట్టిలో మాణిక్యంగా అభివర్ణిస్తున్న ప్రజలు

**కేసముద్రం,సెప్టెంబర్ 3:** కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల అప్పయ్య వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. తెలంగాణ రాష్ట్ర అభయారణ్యం లోని వృక్ష వైవిధ్యం, అడవుల స్థితిగతులు, అనుసరించవలసిన వ్యూహాలు అనే అంశం మీద చేసిన పరిశోధనలకు గాను ఎసల్ల అప్పయ్యకు భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, అనంతపూర్ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్యోతి తెలిపారు. అటవీ శాఖలో సంరక్షణ అధికారిగా, ప్రస్తుతం హెచ్ ఎం డి ఏ లో అర్బన్ ఫారెస్ట్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అప్పయ్య యూనివర్సిటీ రీజినల్ కార్యాలయం హైదరాబాదు నందు తుది మౌఖిక పరీక్ష నిర్వహించిన అనంతరం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలోని వృక్షజాతులు, అడవుల స్థితిగతులు అనుసరించాల్సిన వ్యూహాల పైన అప్పయ్య పరిశోధనలు చేశారు. అప్పయ్య ఈ పరిశోధనలను డాక్టర్ శివకుమార్ సింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పాలమూరు యూనివర్సిటీ,తెలంగాణ పర్యవేక్షణలో చేసినట్లు తెలిపారు. కాగా ఎసల్ల అప్పయ్య డాక్టరేట్ పొందడం పట్ల ఆయన స్వగ్రామమైన ఉప్పరపల్లి తో పాటు కేసముద్రం మండల ప్రజలు అప్పయ్యను మట్టిలో మాణిక్యంగా అభివర్ణిస్తూ అభినందిస్తున్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## - పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట సెప్టెంబర్ 3మేజర్ (న్యూస్) సూర్య** మండలంలోని అయోధ్య నగర్ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు ఎర్ర లింగారెడ్డి,శ్రీశైలం,పాక సాంబయ్య, భూక్య వీరన్న,భూక్య బద్రు,గుగులోతు విజయ,గుగులోతు పద్మ, కన్నెబోయిన కోమల భూక్య భద్రమ్మ,బిక్షపతి,మొదలగువారు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఖానాపురం మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు జగన్ పార్టీ సీనియర్ నాయకులు కడదూరి రాజు సల్ల రాజు మాజీ వార్డు సభ్యులు భూక్య ఈర్య తేజావత్ రాజు,ఎర్ర వెంకటేశ్వర్లు, బాదావత్ బోజ్యా నాయక్ వర్ధరాజు,శివరాత్రి యాకయ్య, పిన్నింటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్థానిక సంస్థల్లో మెజారిటీ సీట్లు గెలవాలి

## - మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ

**గార్ల సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ ( సూర్య )** మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు రైతులకు సరిపడ యూరియా అందించకుండా ఇబ్బందులు పెడుతుందని బీసీ రిజర్వేషన్ల పేరిట మాయ మాటలతో మళ్లీ ఎన్నికలు వాయిదా వేయాలని చూస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు గెలుపొందే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు బుడిగ మురళి ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధ కృష్ణ మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఖదీర్ అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుల మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - సిపిఎం మండల కార్యదర్శి సైదులు

**నెల్లికుదురు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య)** మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలనిసిపిఎం మండల కార్య దర్శి ఈసంపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు బొల్లంఎల్లయ్య ఆధ్వర్యంలో దర్నా నిర్వహించిన అనంతరం ఎంపీడీవో కుమార్‌కు పలురకాల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సైదులు మాట్లాడుతూ గ్రామ పంచా యతీ కార్మికులు అనేక గ్రామాలలో పని చేస్తున్న కార్మికులకు 51 జీవో రద్దు చేయా లని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిం చాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఇందిరమ్మ ఇళ్లల్లో గ్రామపంచాయతీ కార్మికులకు కేటాయించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వా లని వికలాంగులకు కేటాయి ంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయ కులు బొల్లం ఏల్లయ్య, గుగులోతు రామకోటి, బాలాజీ, రఘు, విజయ,హెచ్ మల్లయ్య, వెంకన్న, పాల్గొన్నారు.




# వసతి లేక ఇబ్బందులు పడుతున్న 108 సిబ్బంది



**శాయంపేట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య :** మండల కేంద్రంలో ఉన్న 108 వాహన సిబ్బందికి ఉండడానికి వసతి లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు ఉండడానికి వసతి కల్పించాలని బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించినారని,సిబ్బంది ఉండడానికి షెల్టర్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.108 సిబ్బందికి డ్యూటీ లేని సమయంలో చెట్ల కింద కూర్చుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.108 సిబ్బంది సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తక్షణమే స్పందించి సిబ్బంది ఉండడానికి షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రేణికుంట్ల ప్రేమ్ కుమార్,చేన్నబోయిన కొమురయ్య, యం విజయ్,చేన్న బోయిన రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీపతి మృతి

## - కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో సంఘ సంస్కర్తగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం సేవలు అందించి ఆయన తుది శ్వాస ఉన్నంతవరకు గుడి బడి ని కాపాడుకోవాలని ఈ రెండు బాగుంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ప్రగాఢంగా విశ్వసించి ఎంతో కృషిచేసి. నిస్వార్థంతో గూడూరు గ్రామంలో



ప్రముఖ వైద్యులుగా ఎంతో మందికి సేవలు అందించిన డాక్టర్ వైట్లా లక్ష్మీపతి బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ భౌతిక కాయలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్, గుగ్గల ఆదినారాయణ, మాచర్ల పుల్లయ్య, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ విరమనేని యాకాంతరావు, అడ్డు రవీందర్రావు, గుగులోతు కిషన్ నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు ఐలేస్ యాదవ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఎండీ సలీం,ఎండి మదర్, ములుగురు యాకయ్య, పత్తూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి






**పాలకుర్తి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రం లో నియోజకవర్గ స్థాయి తీజ్ పండుగ ముగింపు ఉత్సవాలు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్థా ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అని అన్నారు.ఈ మోసపూరిత కాంగ్రెస్ మన లంబాడీ బిడ్డల హక్కులను కాలరాసే కుట్ర పన్నుతుంది దాని పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి,రేవంత్ రెడ్డి ముందు మా లంబాడీ హక్కులకు భంగం కలిగేలా చేస్తున్న మీ నాయకులను సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు.లంబాడీ లను గుర్తించింది కెసిఆర్ తండాలను గ్రామ పంచాయతీ లు చేసిన ఘనత ఆయనదేని అన్నారు.రాజధానిలో లంబాడీ బిడ్డలకోసం భూమి కేటాయించింది సేవాలాల్ భవన్ కట్టించిది కెసిఆర్ అని అన్నారు.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని మన హక్కులను కాలరాస్తుంది.మా లంబాడీ బిడ్డల జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త ఉరికిచ్చి కొడతాం అని ఆయన అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని తండాలు, గ్రామ పంచాయితీల నుండి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,గిరిజన బంజారా" ముఖ్య నాయకులు,మహిళలు,యువజన నాయకులు ,యువతులు భారీ సంఖ్యలో "తీజ్ ముగింపు ఉత్సవ"లి కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేశారు.

# విదేశీ పత్తిపై దిగుమతి సుంకం ఎత్తివేతను నిరసిస్తూ నిరసన



**కేసముద్రం,సెప్టెంబర్ 3:** కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో, ఉప్పరపల్లి గ్రామంలో ఎంసిపిఐ యు, ఏఐసీటియు ,ఏఐకేఎఫ్ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసీపిఐ యు పార్టీ మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని అమెరికా దేశం ఒత్తిళ్లకు లొంగి ఎత్తివేయడం మూలంగా మన భారత దేశ రైతాంగం ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.10075 గా నిర్ణయించాలని అన్నారు. పత్తి విస్తీర్ణంలో ప్రపంచంలోనే మన భారతదేశం అతి పెద్దది అని ఆయన అన్నారు. భారతదేశంలో మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ లలో ఎక్కువగా పత్తి సాగు అవుతుందని, కేంద్ర ప్రభుత్వము పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీపత్తిపై 11 శాతం సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కంచ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కేంద్రంలో పాల్గొన్నవారిలో వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు, నేరడ వీరస్వామి, సముద్రాల మల్లయ్య, రవి, దేగల మల్లయ్య, రాజు ఉప్పరపల్లి గ్రామంలో పాల్గొన్న వారిలో కంచ వీరయ్య, కంకల శ్రీనివాస్, సకినాల నరేష్, గంట వీరయ్య, ఏ. సత్యనారాయణ, యం. వెంకన్న తదితరులు ఉన్నారు.

# గణనాధుని సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 3:** బయ్యారం మండల కేంద్రంలోనీ గాంధీ సెంటర్ గణనాధుని సన్నిధిలో గణేష్ ఉత్సవ కమిటీ,గణేష్ విగ్రహ దాత తిరుమల సంజీవ రెడ్డి రమణమ్మల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో స్వామివారి సన్నిధానంలో మహా అన్నదాన కార్యక్రమం గణేష్ ఉత్సవ కమిటీ వారు బుధవారం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని తిరుమల సంజీవ రెడ్డి రమణమ్మ దంపతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీర్వచనాలు పొందిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతీ సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,తిరుమల చంద్రరెడ్డి,దేవిరెడ్డి, పోతుగంటి బ్రహ్మ చారి,వేం యాకుబ్ రెడ్డి,నంబూరి మధు,పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్,దేవేందర్, నరేందర్,విజయ్,సాగర్, ప్రసాద్,ప్రశాంత్,అనిల్ రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ సూర్య,** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి ఆలయంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం దగ్గర బుధవారం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా భక్తులు మహిళలు మండలంలోని పలు గ్రామాలు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున దాదాపుగా 800 మంది పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానంలో పాల్గొని భోజనం చేసి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమేష్,సభ్యులు ప్రకాశం,కుమార్, మహేందర్, మణికర్,అశోక్,రాజు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా సూరం రాము



**శాయంపేట, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య :** మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము జడ్పీ హెచ్ ఎస్ బాలుర పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి తెలిపారు. బుధవారం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలలలో పనిచేస్తున్న పీఈటీలు మరియు పీడీలు కలిసి సూరం రాము ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు జి పద్మ, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాసిరి రాజి, బాపురావు, బాలుర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**పాలకుర్తి సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ముందుకు సాగుతున్నారు.మండల కేంద్రంలోని ఎస్.సి కాలనీకి చెందిన గాదెపాక చిన యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం పాలకుర్తి లోని మృతుడి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య మరియమ్మ , కుమారులు అభిషేక్, పుష్పక్, సోదరులు కృష్ణ యాకయ్య, మహేందర్, ఇతర కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్,భాస్కర్, యాకయ్య, సోమయ్య,గాదెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర మార్కెట్ చైర్మన్ల ఫోరం ముఖ్య సలహాదారులుగా

# ఎంపికైన కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం సెప్టెంబర్ 3:** తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల ఫోరం సమావేశం బుధవారం హైదరాబాదు లోని కొంపల్లిలో శుభం హోటల్ లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మార్కెట్ చైర్మన్లు అందరూ సమిష్టిగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ల రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..గత రెండు పర్యాయాలు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, మూడుసార్లు సర్పంచ్ గా, ఎంపీటీసీ గా, సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన సీనియర్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తన 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను అధిరోహించారని, ఆయన నేటికీ మొక్కవోని దీక్షతో పనిచేస్తున్నారని కొనియాడారు.తెలంగాణ దేశంలోనే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని,కమిషన్ విధానం లేకుండా రైతుల దగ్గర నేరుగా ప్రత్యక్ష పద్ధతిలో కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు చెల్లించే విధానం ఎక్కడ లేదని అన్నారు. గత కరోనా కాలంలో సైతం కేసముద్రం మార్కెట్ కు భారత దేశ ప్రధానమంత్రి మోడీచే అవార్డును అందుకున్నట్లు తెలిపారు. తన 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో గంట సంజీవరెడ్డి చేసిన సేవలకు ఏమిచ్చినా తక్కువేనని రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెట్లకు చెందిన మార్కెట్ చైర్మన్లు పెడుతున్నారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ చైర్మన్ పదవి అనేది ఒక ముళ్ళ కిరీటం లాంటిదని, రైతులకు ఎటువంటి కష్టనష్టాలు రాకుండా ప్రతి ఒక్క మార్కెట్ చైర్మన్ చూసుకోవాలన్నారు. పదవి అనేది అలంకారప్రాయం కాకుండా ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ పార్టీకి సైతం సేవ చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.చిన్న చిన్న మార్కెట్ కమిటీ చైర్మన్లు కూడా ప్రలోభాలకు లొంగకుండా రైతులకు వ్యాపారస్తులకు ప్రభుత్వానికి బాసటగా ఉంటూ ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. కాగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన మార్కెట్ చైర్మన్ లు సంజీవ రెడ్డిని సత్కరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ



**హనుమకొండ, సెప్టెంబర్ 3, మేజర్ న్యూస్ సూర్య,** సాయికృష్ణ కాలనీ లో మట్టి గణపతి వద్ద ప్రదోష కాలంలో పిల్లలకు సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు ప్రయాగ బాలసుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ విద్యతోనే పిల్లలు ప్రయోజకులు అవుతారని, ప్రతి రోజు తల్లిదండ్రులు పిల్లలకు రామాయణ, మహాభారతం,ఇతిహాస గాథలు నేర్పించాలన్నారు. తెలుగు భాష , పద్యాలు ,గేయాలు , నైతిక విలువలు వివరించాలని , ప్రతి సంవత్సరం మట్టి గణపతినే పూజిస్తూ , పర్యావరణాన్ని కాపాడుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో కిషోర్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, రేపాల ప్రవీణ్, సంపత్ కుమార్, మహేందర్, ప్రవీణ్ , మహిళలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కుసుమ సృజనాత్మకతతో బొజ్జ గణపయ్య



**జనగామ, సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య:** జనగామ జిల్లా కేంద్రంలో గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రెస్టన్ కాలనీలోబుధవారం రోజున భక్తురాలు కుసుమ గణేశుని ముగ్గు రూపంలో రూపకల్పన చేసి భక్తులను ఆశ్చర్యపరిచారు సాంప్రదాయ రంగులతో రూపొందించిన రంగు రంగుల చిత్రకళ తో నవరాత్రుల్లో భక్తులను ఆశ్చర్యపరిచిన కుసుమను భక్తులందరూ అభినందించారు.

## సంత్ సేవాలాల్ గిరిజన సంఘం మండల అధ్యక్షుడిగా జాటోత్ హరిచంద్ నాయక్



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):** ఇనుగుర్తి మండల కేంద్రంలోని వద్దిరాజు నారయణ మెమోరియల్ పార్క్ లో బుధవారం మండలంలోని వివిధ తండాల గిరిజన సోదరులతో జరిగిన సమావేశంలో సంత్ సేవాలాల్ మహారాజ్ మండల స్థాయి గిరిజన సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా జాటోత్ హరిచంద్ నాయక్, ఉపాధ్యక్షులుగా తేజావత్ సంతోష్,బానోత్ సూర్య,గుగులోత్ నరేందర్,భీమా,భూక్య ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ రాజు,కోశాధికారులుగా బానోత్ మోహన్ నాయక్, బానోతు రామన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జాటోత్ హరిచంద్ నాయక్ మాట్లాడుతూ బంజారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.అతి త్వరలో కమిటీతో మరియు వివిధ ప్రజా ప్రతినిధులతో చర్చించి మండల కేంద్రములో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గిరిజన సోదరులు అంత ఏకతాటిపై వచ్చి కమిటీ ఏర్పాటుకు సహకరించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం సభ్యులు,వివిధ తండాల గిరిజన నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్ సూర్య** మరిగడి గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన శ్రీనివాస్ తల్లి నర్సమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్నఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబాన్ని కి తోడుగా నేను ఉంటానని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మహా అన్నదాన వితరణ



**ఆత్మకూరు సెప్టెంబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కామారం బస్టాండ్ వద్ద యువసైన్యం టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద మహా అన్నదాన వితరణ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో తోట కుమారస్వామి, బూర వరుణ్, కంది కిషన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, కంది సమ్మీరెడ్డి, తోట చంద్రశేఖర్, తక్కల్లపెల్లి చిరంజీవి, లక్కర్స్ నరేష్, నర్మేటి రవితేజ, నర్మేటి రాజేష్,గోల్కొండ సుధాకర్, లక్కర్స్ కుమారస్వామి, కాసర్ల అఖిల్, నామోజు అనిల్, తోట దేవేందర్, దుగ్యాల సంపత్,పైడి, బూర చందుగౌడ్..తదితరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వినాయకుని సన్నిధిలో అన్నదాన కార్యక్రమం



గ్రామంలోనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో అందరు బాగుండాలని కోరారు. అలాగే వీధి వీధిలో వాడవాడలో వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చింత యాదగిరి జోగు సోమనరసయ్య జోగు రామచంద్రు జోగు సుదర్శన్ బాషిపాక ఎల్లేష్ చింత పరశురాములు జోగు నవీన్ జోగు సుధాకర్ కడియం నరేష్ బాషిపాక ప్రసాద్ జోగు మధు చింత సురేష్ జోగు కిరణ్ కుమార్ జోగు మనోజ్ చింత గణేష్ జోగు ప్రశాంత్ మహిళలు గ్రామస్తులు యువజన నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం దేవరుప్పుల



**దేవరుప్పుల సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని బుధవారం విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. అనంతరం వినాయకునికి పూలమాలలు వేసి నైవేద్యాన్ని సమర్పించారు.

# మారని పారిశుధ్య కార్మికుల జీవితాలు

### - పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు





**దేవరుప్పుల సెప్టెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలు మాత్రం రావడంలేదని సిఐటియు జిల్లా కోశాధికారి బస్వ రామచంద్రయ్య అన్నారు. బుధవారం సిఐటియు గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు సంగి కరుణాకర్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం ఎంపీడీవో తాటి సురేష్ కుమార్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. 51వ జీవోను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరిల వారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు సోమరాజు కోశాధికారి పరమేష్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# శ్వేతార్క లో సామూహిక కుంకుమ పూజలు





**వరంగల్ లీగల్:3 సెప్టెంబర్: మేజర్ న్యూస్ (సూర్య)** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సామూహిక కుంకుమ పూజలను బ్రహ్మశ్రీ కులకర్ణి మహేష్ శర్మ, జోషి మల్లికార్జున శర్మ గజవాడ అనంత ఆచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జేష్టా దేవి అమ్మవారి ఉద్వాసన పూజ అనంతరం లక్ష్మీదేవి కుంకుమ పూజలను సామూహికంగా సర్వాంగ సుందరంగా నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు, పాల్గొన్నారు.



# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

### - మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్



**పెద్దవంగర, సెప్టెంబర్ 3, (సూర్య న్యూస్)** అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా అన్నదాన దాత మొర్రిగాడుదుల వినయ్, తల్లిదండ్రులు మొర్రిగాడుదుల సుకన్య, శ్రీనివాస్ లు కుటుంబ సభ్యులు గణపతి వద్ద పూజ భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య నాయకులు శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్,సుధీర్ రెడ్డి, కేశబోయిన కుమారస్వామి, బొల్లు ఊషయ్య, సుభాష్, యాకన్న, యూత్ సభ్యులు బొల్లు ధనుంజయ్, బొల్లు కుమారస్వామి, పల్లె స్వామి, బొల్లు సాయి, పల్లె సాయి, బొల్లు ప్రశాంత్ తుప్పతూరి ఉమేష్, పల్లె అజయ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలలో మహాఅన్నప్రసాద వితరణ



**నెల్లికుదురు సెప్టెంబర్ 3 మేజర్ న్యూస్(సూర్య)** మండలంలోని నరసింహులగూడెం, రావిరాల గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భారత్‌మాత యూత్, యంగ్ స్టార్ యూత్, ఆధ్వర్యంలో బుధవారం విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మహాఅన్న ప్రసాద వితరణ నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భారత్ మాత యూత్ కమిటీ సభ్యులు, యంగ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు



**పెద్దవంగర సెప్టెంబర్ 3 సూర్య న్యూస్)** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ సభ్యుడు మొర్రిగాడుదుల శ్రీనివాస్ మహా అన్న ప్రసాద వితరణ దాతగా నిలిచాడు.శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యుడు శ్రీనివాస్ మరియు తన కుమారుడు మొరిగాడుదుల వినయ్ మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు మల్లికార్జున చారి మాట్లాడుతూ ప్రతి సేవా కార్యక్రమంలోనూ, దైవ భక్తులను లయన్స్ క్లబ్ ముందు ఉంటుందని, రానున్న రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు వస్తామని, ఆ గణపతి ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎడవల్లి మధుసూదన్ రెడ్డి, అనపురం రవి,ముత్తినేని శ్రీనివాస్, కేశబోయిన సుభాష్, గుల్లపల్లి సదానందం, విగ్నేశ్వర యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.